బాలికపై లైంగిక దాడి కేసులో జీవితఖైదు

సహజ మరణం వరకు జైల్లోనే!

బాధితురాలికి రూ. 7 లక్షల నష్టపరిహారం

డీఎన్‌ఏ రిపోర్టు ఆధారంగా శిక్ష ఖరారు

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): బాలికపై జరిగిన లైంగికదాడి కేసులో నిందితుడు బొగ్గుల సాయిలు (54) కు సహజ మరణం వరకు జీవిత ఖైదుగా శిక్షను విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత బుధవారం సంచలన తీర్పు వెల్లడించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాందెడ్డి కథనం ప్రకారం.. బాలిక తండ్రి, నిందితుడు కలిసి ఆర్యవైశ్య సంఘం ఫంక్షన్ హాల్లో హౌజ్ కీపర్లుగా పని చేశారు. తండ్రిని కలిసేందుకు బాలికతో పాటు ఆమె సోదరి కూడా అప్పుడప్పుడు ఫంక్షన్ హాల్‌కు వెళ్లారు. ఇరు కుటుంబాలు సన్నిహితంగా ఉండటంతో నిందితుడు బాలికతో చనువుగా ఉన్నాడు. 2019లో బాలికపై అఘాయిత్యానికి ప్రయత్నించాడు. బాలిక అడ్డుకోవడంతో నిండితుడు బాలికను చెంపపై కొట్టాడు. ఆ తర్వాత.. నేను చెప్పినట్టు వినకుంటే మీ తండ్రి మద్యం తాగే సమయంలో అందులో విషం కలిపి హత్య చేస్తానంటూ బాలికను బెదిరించాడు. తన తండ్రిని హత్య చేస్తాడన్న భయంతో బాలిక వణికిపోయింది. బాలిక భయపడుతున్న విషయాన్ని గుర్తించిన నిందితుడు సికింద్రాబాద్‌లోని అడ్డగుట్టలో ఉన్న ఇంటిలోకి ఎవ్వరులేని సమయంలో వెళ్లి బాలికపై అఘాయిత్యానికి పాల్పడి తన కోరికను తీర్చుకున్నాడు. 2019, డిసెంబర్ వరకు పలుమార్లు లైంగిక కోరికను తీర్చుకున్నాడు. భయంతో బాలిక ఈ విషయాన్ని కుటుంబ సభ్యులతో చెప్పలేదు. కడుపు నొప్పితో బాలిక బాధపడంతో తల్లిదండ్రులు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. 4 నెలల గర్భవతి అని తేల్చారు. ఆ తర్వాత బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన అధికారి బి.లక్ష్మీనారాయణరెడ్డి విచారణ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్‌లో దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
OS No. 563 of 2022
Between:-
M/s. ICICI Bank Ltd. ...Plaintiff
And
Mohammed Raheem ...Defendant
To,
Mohammed Raheem
S/o Mohammed Shabbir,
Aged: 50 yrs, Occ: Self Employed
R/o 17-1-182/D/5, Mumtaz Colony Santosh Nagar, Near Times College, Saidabad, Hyderabad-500059.
Please take Notice that the above OS No. 563 of 2022 is stand posted to 19.11.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad
18.10.2024
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
ADVOCATE.

కుటుంబంతో సంతోషంగా ఉండాలి

ఉద్యోగ విరమణ పొందిన వారికి

ఘనంగా వీడ్కోలు పలికిన సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): రిటైర్డుమెంట్ తరువాత ఎదో ఒక పని చేయడంతో ఆర్యోగంగా ఉంటామని, అందుకు తగిన ప్రణాళికతో ముందుకెళ్తూ ఆరోగ్యంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పని చేస్తున్న 15 మంది సిబ్బంది బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. వారిని సీపీ ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ పొందిన వారంతా మిగతా జీవితాన్ని కుటుంబంతో సంతోషంగా గడుపాలన్నారు. పోలీస్ శాఖకు అందించిన సేవలను మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ (అడ్మిన్) పరిమళ నూతన్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో.. రూ. 17 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ప్రైవేట్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు రూ. 17 లక్షలు మోసం చేశారు. వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌కు స్పందించిన బాధితుడు.. నేరగాళ్లు సూచించిన లింక్‌ను క్లిక్ చేశాడు. ఆ లింక్ సాయంతో టెలిగ్రామ్‌లోని ఒక గ్రూప్‌లో చేరాడు. ఆ తరువాత ఒక యువతి మాట్లాడుతూ.. తాను హెచ్‌ఆర్ మేనేజర్‌నని, మేం చెప్పినట్లు మీరు చేస్తే రోజు నాలుగైదు గంటల్లోనే రూ.5 నుంచి రూ. 10 వేల వరకు సంపాదించవచ్చంటూ సూచించారు. మొదట కొంత పెట్టుబడి పెట్టండి.. అంటూ లింక్‌లు క్లిక్ చేయిస్తూ మంచి లాభాలు వచ్చాయంటూ ఆశ పెట్టారు. దీంతో ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి.. అందులో టాస్క్‌లు పూర్తి చేయాలంటూ డబ్బులు డిపాజిట్ చేయిస్తూ స్క్రీన్‌పై లాభాలు చూపించారు. దఫ దఫాలుగా రూ. 17.2 లక్షలు డిపాజిట్ చేయించి.. డబ్బు కాజేశారు. దీనిపై బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాగిడిపై అసత్య ప్రచారం

పోలీసులకు ఫిర్యాదు

రామంతాపూర్, అక్టోబర్ 30: సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేశారంటూ మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. అసత్య ప్రచారంతో సోషల్ మీడియాలో వీడియోలు, పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేసిన ఏడు గురిపై ఫిర్యాదు చేసినట్లు రాగిడి తెలిపారు.

కన్న తల్లి కళ్లెదుటే.. కూతురిపై అసభ్య ప్రవర్తన.. కేసు నమోదు

వెంగళరావునగర్, అక్టోబర్ 30: 0జైలుకు పంపిస్తావా.. నీ సంగతి చూస్తా.. కేసు వాపస్ తీసుకోకుంటే చంపేస్తానంటూ బెదిరించాడు. జరిగిన ఘోరంపై బాధితురాలు మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కథనం ప్రకారం.. మధురానగర్‌లో ఓ యువతి(20) తన తల్లితో కలిసి ఉంటున్నది. ఆమె పక్కింట్లో ఉండే ఉమామహేశ్వరరావు(35) ఆ యువతిపై కన్నేశాడు. గతంలో కూడా లైంగిక వేధింపులకు పాల్పడగా.. అతడిని ప్రతిఘటించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పట్లో అతడిని అరెస్ట్ చేసి జైలుకు కూడా పంపారు. జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన అతడు బుద్ధిమార్చుకోలేదు. ఆ యువతి ఇంట్లోకి మంగళవారం రాత్రి చొరబడ్డాడు. కన్నతల్లి ఎదుటే అసభ్యంగా ప్రవర్తించాడు. నన్ను జైలుకు పంపావు.. మిమ్మల్ని చంపేస్తాను.. అంటూ బెదిరించాడు. బాధిత యువతి తన తల్లితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విమానాలకు బాంబు బెదిరింపులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 30: దేశంలో విమానాలకు బాంబు బెదిరింపుల పర్వం కొనసాగుతున్నది. తాజాగా.. బుధవారం ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలకు బాంబు బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జీఎంఆర్ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీ, మహారాష్ట్రకు వెళ్తున్న విమానాలకు బాంబులు పెట్టినట్టుగా సమాచారం రావడంతో అప్రమత్తమైన జీఎంఆర్, సీఐఎస్ఎఫ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి బాంబులు లేవని నిర్ధారించారు. చెన్నై- హైదరాబాద్, అయోధ్య- హైదరాబాద్, ఢిల్లీ – హైదరాబాద్, చెన్నై- హైదరాబాద్ మధ్య ప్రయాణించే విమానాలకు మంగళవారం రాత్రి బెదిరింపులు రావడంతో తనిఖీలు చేపట్టారు. తరచూ విమానాలకు బాంబు బెదిరింపులు రావడంతో నిఘా పెట్టాలని పోలీసులను జీఎంఆర్ ప్రతినిధులు కోరారు.

పటాకుల దుకాణంపై పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం

నిర్వాహకుల అలర్ట్‌తో తప్పిన ముప్పు

కాలిపోయిన పటాకుల దుకాణం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 30: ఆర్థిక లావాదేవీల కారణంగా పటాకుల దుకాణంపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్వాహకులు అప్రమత్తంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి కథనం ప్రకారం.. లాలాపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంతంలో నివాసముండే సతీశ్‌రెడ్డి పాల వ్యాపారి. అదే ప్రాంతానికి చెందిన నిఖిల్‌రాజ్ అనే వ్యక్తి తన క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించేందుకు రూ.93 వేలు సతీశ్‌రెడ్డి వద్ద అప్పుగా తీసుకున్నాడు. కార్డు బిల్లు చెల్లించిన అనంతరం తిరిగి డబ్బు ఇస్తానని చెప్పిన నిఖిల్‌రాజ్.. నాలుగు రోజులుగా సతీశ్‌రెడ్డికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడు. రెండ్రోజుల కిందట నిఖిల్‌రాజ్ ఇంటి వద్దకు వెళ్లిన సతీశ్‌రెడ్డి.. తనకు డబ్బులు ఇవ్వాలని పట్టుబట్టడంతో తాను ఇవ్వనని తేగేసి చెప్పాడు. మరోవైపు దీపావళి పండుగ సందర్భంగా నిఖిల్‌రాజ్ లాలాపేటలో పటాకుల దుకాణం పెట్టాడు. తనకు డబ్బులు ఇవ్వకుండా పటాకుల దుకాణం పెట్టిన నిఖిల్‌పై సతీశ్‌రెడ్డి కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో పటాకుల దుకాణంపై పెట్రోల్ పోసి, నిప్పంటించే ప్రయత్నం చేశాడు. దుకాణంలో నిద్రిస్తున్న నిఖిల్‌రాజ్, శ్రీకాంత్‌కు పెట్రోల్ వాసన రావడంతో వెంటనే బయటకు వచ్చి చూడగా.. సతీశ్‌రెడ్డి నిప్పంటించి పారిపోయాడు. దుకాణానికి అమర్చిన కవర్లకు నిప్పంటుకోగా వెంటనే నిర్వాహకులు మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. ఈ క్రమంలో నిఖిల్ కాలుకు స్వల్ప గాయమైంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

సాయిరాం టిఫిన్ సెంటర్ పై కేసు నమోదు

వెంగళరావునగర్, అక్టోబర్ 30: యూసుఫ్‌గూడలోని సాయిరాం టిఫిన్ సెంటర్ వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందంటూ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ బస్తీలో సాయిరాం టిఫిన్ సెంటర్‌కు వచ్చే వారి ద్విచక్ర వాహనాలతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవుతోందని ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ హోంగార్డు జి.శివప్రసాద్ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాయిరాం టిఫిన్ సెంటర్ ముందు కస్టమర్లే కాకుండా.. బస్తీవాసులు కూడా వాహనాలను పార్కింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Area Dental
Charitable Hospitals
ఆధునిక పరికరాలతో కూడిన
అన్ని రకాల దంత సేవలు అందించబడును
Dental Implants | Lasers | Zirconia Crowns | Aligners
ఉచిత*
దంత చికిత్స
తెల్ల రేషన్ కార్డు దారులకు
Diwali
www.areadental.org
+91 73060 55550
Abids | Santosh Nagar | Mehdipatnam | KPHB

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 2798 of 2021
Between:-
M/s. ICICI Bank Ltd. ...Plaintiff
And
Amlipur Arthi ...Defendant
To,
Amlipur Arthi S/o Kalyan Sudesh Kumar, R/o Flat No. 31045, B Wing 3 Block Hyderguda, Attapur, Hyderabad
Please take Notice that the above OS No.2798 of 2021 is stand posted to 22.11.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad
26.10.2024
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Advocate

ప్రైవేట్ బస్సు ఢీకొని రాంకీ ఉద్యోగి మృతి

జీడిమెట్ల, అక్టోబర్ 30: బైక్‌పై వెళ్తున్న రాంకీ ఉద్యోగిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కథనం ప్రకారం.. యాప్రాల్ నివాసి ఎన్.హరికృష్ణ (44) రాంకీలో సర్కిల్ ఇన్‌చార్జిగా పని చేస్తున్నాడు. అతడు ఇంటి నుంచి బైక్‌పై బయలుదేరి.. జగద్గిరిగుట్ట పైపులైన్ రోడ్డులోని రాంకీ కంపెనీకి వెళ్తున్నాడు. గాజులరామారం చౌరస్తాలో మూలమలుపు వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఆర్‌కే ట్రావెల్స్ బస్సు ఢీకొట్టి షాపూర్‌నగర్ సాగర్ హోటల్ వరకు ఈడ్చుకెళ్లింది. దీంతో హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పారిశుధ్య కార్మికులు గంట సేపు రోడ్డుపై ధర్నా చేశారు. ఈ ధర్నాలో కార్మిక నాయకుడు ముద్దపురం మదన్ గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఆందోళనను విరమింపజేశారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

షాపూర్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

డిజిటల్ అరెస్ట్‌తో రూ.3 కోట్లు టోకరా

ఓ వైద్యురాలికి సైబర్ నేరగాళ్ల కుచ్చుటోపీ

సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు

సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): నగరంలోని గుడిమల్కాపూర్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్.. సైబర్ నేరగాళ్లకు చిక్కి రూ. 3 కోట్లు నష్టపోయింది. వివరాలిలా ఉన్నాయి.. బాధితురాలికి ఫోన్‌చేసిన సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ బెదిరించారు. మేం ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని.. మీ నంబర్ డిస్‌కనెక్ట్ అవుతుందని చెప్పారు. ఎందుకని అడుగగా.. ఢిల్లీలో జరిగిన మనీలాండరింగ్ కేసులో మీ నంబర్‌తో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.. మనీలాండరింగ్ కేసులో మిమ్మల్ని నిందితురాలిగా చేరుస్తామని భయపెట్టారు. మీతో వీడియో కాల్ మాట్లాడాలని, ఎస్సీ మాట్లాడుతారని చెప్పడంతో.. ఆమె వారికి ఫోన్ చేసింది. బాధితురాలిని అమాయకురాలిగా గుర్తించిన సైబర్ నేరగాళ్లు.. ఆమెతో మాట్లాడుతూ..‘ మీరు చాలా సీరియస్ క్రైంలో ఉన్నారు.. ఈ విషయం ఎవ్వరికీ చెప్పకూడదు. నిన్ను, మీ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తాం..’ అని బెదిరించారు. దీంతో ఆ మహిళా డాక్టర్ ఈ విషయం ఎవ్వరికీ చెప్పలేదు. మరో రోజు ఫోన్ చేసిన నిందితులు.. ‘మీ కేసులో సుప్రీం కోర్టు జస్టిస్ చంద్రచూడ్ సీరియస్‌గా ఉన్నారు.. మీరు నేరం చేయలేదని నిర్ధారించుకునేందుకు ఒక మార్గం ఉంది.. ఆర్‌బీఐకి సంబంధించిన బ్యాంకులో కొంత ఎమౌంట్ డిపాజిట్ చేస్తే సెక్యూరిటీగా ఉంటుంది..’ అని నమ్మించారు. ఈ నెల 14 నుంచి 29 వరకు దఫదఫాలుగా నేరగాళ్లు చెప్పిన ఖాతాల్లో బాధితురాలు రూ.3 కోట్ల వరకు డిపాజిట్ చేసింది. ఇలా వారం పాటు డిజిటల్ అరెస్ట్‌లోనే ఉంచారు. అనంతరం ఆమె తాను మోసపోయానని గ్రహించి.. బుధవారం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెండ్లి పేరుతో లోబర్చుకొని.. చోరీ

వివాహిత కుమార్తెపై కన్నేసి..

అంతు చూస్తానంటూ కులం పేరుతో దూషణ

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, అక్టోబర్ 30: పెండ్లి చేసుకుంటానని లోబర్చుకుని.. శారీరకంగా వాడుకోవడమే కాకుండా వివాహితకు సంబంధించిన ఆభరణాలు తస్కరించాడు. ఆమె కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ప్రశ్నిస్తే కులం పేరుతో దూషించిన ఆ వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వివాహిత(37) బంజారాహిల్స్ రోడ్ నం.13లోని ఓ బస్తీలో ఉంటూ.. హౌజ్ కీపింగ్ పనులు చేస్తున్నది. ఆమె భర్త ప్రైవేట్ ఉద్యోగి. ఈ దంపతులకు 14 ఏండ్ల కూతురు ఉంది. భర్త తరచూ ఊరికి వెళ్తున్న విషయాన్ని గమనించి.. మూడేండ్ల కిందట ఆమెతో పాటు పనిచేస్తున్న సయ్యద్ అస్లమ్ అనే వ్యక్తి మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. పెండ్లి కూడా చేసుకుంటానని నమ్మించి, పలుమార్లు శారీరకంగా వాడుకున్నాడు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని ఆమె భర్తకు చెప్పాడు. దీంతో అతడు భార్యను, కుమార్తెను వదిలి పెట్టి వెళ్లిపోయాడు. అమె అస్లమ్‌తో పెండ్లి విషయాన్ని ప్రస్తావించడంతో ఎప్పటికప్పుడు దాటవేస్తూ వస్తున్నాడు. ఇటీవల అతడు తరచూ ఆమె ఇంటికి వస్తున్నాడు. ఇదిలా ఉండగా.. వివాహిత కూతురుపై కూడా కన్నేసిన అస్లమ్.. ఆమెను బైక్‌పై తీసుకువెళ్లడం, అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఈ విషయాన్ని గమనించిన వివాహిత నిలదీయగా ‘నీ మీద మోజు తీరింది.. నీ కుమార్తె కావాలంటూ..’ అసభ్యంగా మాట్లాడటం మొదలుపెట్టాడు. దీంతో వారిద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా, ఈ నెల 27న వివాహిత ఉంటున్న గదికి వచ్చిన అస్లామ్.. గదిలో ఉన్న రెండు తులాల బంగారం, 15 తులాల వెండి నగలను తస్కరించాడు. మరుసటి రోజు నగలు పోయిన విషయాన్ని గుర్తించిన బాధితురాలు వాకబు చేయగా.. ఆమె లేని సమయంలో అస్లమ్ ఇంటికి వచ్చి వెళ్లినట్టు గుర్తించింది. దీంతో అతడిని నిలదీయగా కులం పేరుతో దూషించడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. నీతో పాటు నీ కూతుర్ని అంతం చేస్తానంటూ బెదిరించాడు. ఈ మేరకు బాధిత మహిళ బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పలు సెక్షన్లతోపాటు పోక్సో, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ప్రతిష్ఠాత్మక పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన యువ అథ్లెట్ జీవాంజీ దీప్తితో పాటు ఆమె కోచ్ నాగపురి రమేశ్‌ను బుధవారం కొండాపూర్‌లోని బ్రూక్‌సైడ్ గ్లోబల్ స్కూల్‌లో సత్కరించారు.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై ధర్నా

ఇబ్రహీంపట్నం రూరల్, అక్టోబర్ 30 : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలోని సాగర్ రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులతో పాటు విద్యార్థుల పాల్గొని పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై సుమారు గంటపాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

దొంగతనం కేసులో ఇద్దరికి రిమాండ్

ఖైరతాబాద్, అక్టోబర్ 30 : బంగారు ఉంగరం దొంగతనం కేసులో ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ టెలిఫోన్ కాలనీకి చెందిన గర్దాసు శ్రీసాయి తేజ ఈ నెల 15న లాల్ బంగ్లా వద్దగల వేంకటేశ్వర జ్యూవెల్లర్స్‌లో ఆభరణాల కొనుగోలు కోసం వచ్చాడు. ఆభరణాలను చూస్తున్నట్లు నటించి సేల్స్‌మెన్ కండ్లు గప్పి ఐదు గ్రాముల ఉంగరాన్ని కాజేశాడు. అనంతరం దానిని ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన అరుణ్ శర్మకు విక్రయించాడు. యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రీసాయితేజ, అరుణ్‌శర్మను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టీమ్: 10 సం।।ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598.
NT-335089

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, బీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-334825

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ, 16/11 కామాఖ్య, 25/11 రామేశ్వరం బస్సు, 11/12 కర్ణాటక, 21/2 కాశీ యాత్ర @ 9908844377.
NT-336740

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146.
NT-338784

PLOT FOR SALE

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729.
NT-339360

★Uppal Depot, 117 Sq.Yds., North Face, Plot Size: 25 X 42, Near Maangalya Mall, Medipally, Bank Loan Available, Plz. Contact: 9972647628.
NT-335091

FLAT FOR SALE

★ Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247.
NT-332541

★కమ్మర్షియల్ 2BHK, 1129 Sft., వెంకట్రాధి ఫియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070.
NT-338769

INSURANCE

★Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826.
NT-338861

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511.
NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (ఫాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493.
NT-335099

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-339359

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి.
NT-0190

★స్త్రీ/ పు।।లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th- డ్రీగీ, 8 గం।।లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్‌మెన్ 8గం।।లు, జీతం: DGR పేమెంట్, హాస్ కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804.
NT-336739

CHANGE OF NAME

★I, RUPESH WANDHARE alias RUPESH GANPATRAO WANDHARE alias WANDHARE RUPESH GANPATRAO, S/o. Ganpatrao Wandhare, R/o. Quarter No. FT2-16B3, Faculty Tower-2 I I T Hyderabad, Sangareddy, Kandi, Telangana-502 285. Changed My Name to RUPESH GANPATRAOWANDHARE.
NT-339373

★I, ARIHANT PRAKASH SETHIA, S/o. Prakash Sethia, R/o. Khottagouda, K.V. Rangareddy, Hyd., TS-500 084. Changed My Name from ARIHANT PRAKASH SETHIA to ARIHANT SETHIA for Passport purpose.
NT-1424

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స